నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
సోమవారం నవంబర్ 18, 2024

ముంపు బాధిత రైతులను ఆదుకోవాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి పెద్ద చెరువు రిజర్వాయర్ ముంపు బాధిత ఎస్సీ రైతులు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు తమ గోడును ఎమ్మెల్యేకు విన్నవించారు. గత మూడేళ్లుగా తమ పంట పొలాలు రిజర్వా యర్ నీటి ముంపుకు గురై పంటలు పండటం లేదని, దీంతో మేము ఇప్పటికీ 5 పంటలు నష్టపోయామని చెప్పారు. ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటివరకు నష్టపోయిన ఐదు పంటల నష్టపరిహారం ఇప్పించి, తమకు శాశ్వత పరిష్కారం చూపించి ఆదుకోవాలని వేడుకున్నారు. దీంతో ఆయన స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని, పంట నష్టపరిహారం సైతం ఇప్పించేలా కృషి చేస్తానని ముంపు బాధిత ఎస్సీ రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ముంపు బాధిత రైతులు బొట్ల వీరస్వామి, సింగారపు రమేష్, బొట్ల కనకరాజు, బొట్ల పెద్ద వెంకన్న, బొట్ల భాస్కర్, చిన్న పెల్లి దేవేందర్, అర్షం దర్గా స్వామి, జిల్లా శ్రీనివాస్, చేరాలు, సుమన్ ,పూలమ్మ శ్రవణ్ ,అనిల్ ,యాకయ్య, యుగేందర్ పాల్గొన్నారు.



కొల్లూరి రాజుకు బాల్య మిత్రుల సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన కొల్లూరి రాజు ఇటీవల నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగం పొందారు. ఈ క్రమంలో ఆదివారం రాజు బాల్య మిత్రులు, స్థానిక నాయకులు కలిసి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బందేల వెంకన్న, కత్తుల వెంకన్న, సర్వర్, కత్తుల శ్రీశైలం బొమ్మెర సుధాకర్, ధోనికి కొమురయ్య, వడ్డే నాగరాజు, కత్తుల శ్రీనివాస్,ఎండి గఫర్, వద్దిరాజు రషీద్, కత్తుల వెంకన్న దద్దు కుమార్, కత్తుల సంతోష్, ఎర్రబోయిన సాంబరాజు, కత్తుల విక్రమ్, కత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోళ్లకల్ గ్రామానికి చెందిన నాగపురి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆదివారం దశదిశ దినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వడ్లకొండ గ్రామ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి సత్తయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు నాగపురి లింగం, ఎల్లా గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ బస్టాండ్‌లో అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ బస్టాండ్‌లో శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. బస్టాండ్ ప్రాంతంలోని ప్రయాణికులకు, బాటసారులకు, బీదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవ రావు, ముద్దసాని శ్రీనివాస్, రాధిక, ఇందిరా, శారద, రమాదేవి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 'బిల్లా' పరామర్శ

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన అంబేద్కర్ సంఘం నాయకుడు అయిత సంపత్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి మల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ అయిత రాంచందర్, మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఉబ్బని సింహాద్రి, ఐత మల్లేష్, ఐత సుధాకర్, ఐత రవి , పీరని రవీందర్, ఐత జంపి, ఐత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ రోజూ 15 ఇండ్లను సర్వే చేయాలి

ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



కుటుంబ సర్వేలో బాగంగా ఎన్యూమ రేటర్లు ప్రతీ రోజూ తప్పకుండా 15 ఇండ్లను సర్వే చేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. మండలం గోపనపల్లి, కొంకపాక గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర, సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ మరియు కులగణన సర్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో సర్వే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఎన్యూమరేటర్లు అందరూ నిర్దేశించిన సమయంలో వారికి కేటాయించిన ఇళ్లను ప్రతి రోజూ 15 ఇళ్లను సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. నవంబర్ నెల 22వ తేదీ లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో ముదిరాజు జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామంలో నవంబర్ 21న జరుగు తెలంగాణ ముదిరాజ్ మహా సభ దశాబ్ది ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహా సభ చీఫ్ కో ఆర్డినేటర్ చివరి సోమయ్య హాజరై గోడ పత్రిక ఆవిష్కరించారు. 21న వరంగల్ జిల్లాలో ముదిరాజ్‌లు గ్రామాలలో వార్డులలో ముదిరాజుల జెండా ఎగురవేయాలని సూచించారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చాలని, రాజకీయంగా బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చిరబోయిన రాజు, కార్యదర్శి నూనె యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ ఆళ్ల చిన్న కొమురయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ చొప్పరి చిన్న నరసయ్య మాజీ డైరెక్టర్ నూనె అశోక్, మాజీ డైరెక్టర్స్ చొప్పరి అశోక్,చొప్పరి యాదయ్య, నూనె సోమయ్య, నూనె ప్రభాకర్, మహంకాళి సారయ్య, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.



కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కుడా చైర్మెన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళోజీ కళాక్షేత్రాన్ని ఈనెల 19న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం ఉదయం కాళోజీ కళాక్షేత్రాన్ని అధికారులతో కలిసి వారు సందర్శించారు. కళాక్షేత్రంలో సీఎం పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినితానాజీ వాఖడే, కుడా సిపిఎం అజిత్‌రెడ్డికి పలు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, కాంగ్రెస్ నాయకురాలు కూచన రవళి, కుడా డిఇ భీంరావు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో

లక్ష మందితో భారీ బహిరంగసభ

చురుగ్గా సాగుతున్న పనులు

మంత్రులు, కలెక్టర్ల పర్యవేక్షణ

వేగంగా నగర సుందరీకరణ పనులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానానికి కాంగ్రెస్ నాయకత్వం ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా నామకరణం చేసింది. కాంగ్రెస్ పాలన డిసెంబర్ 7వ తేదీనాటికి ఏడాది పూర్తవుతున్నందునా విజయోత్సవ సభను ఈనెల 19న ఇక్కడ నిర్వహించనున్నారు. లక్ష మందితో భారీ బహిరంగసభకు భారీ ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేస్తుంది. హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖాధికారులు వేదికతోపాటు ప్రజలకు నీడను కల్పించడానికి భారీ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమై వున్నారు. రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్కలతోపాటు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య స్వయంగా రంగంలోకి దిగి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

నగరంలో సుందరీకరణ పనులు

సీఎం నగర పర్యటనలో భాగంగా నగరంలో సుందరీకరణ పనులను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వేగవంతం చేశారు. ప్రధాన రహదారులు ముఖ్యంగా హైద్రాబాద్-హన్మకొండ రహదారిని శుభ్రం చేయడంతోపాటు డివైడర్లకు రంగులు వేయడంతోపాటు, మీడియంలోని చెట్లకు సైతం రంగులు అద్దుతున్నారు. సీఎం పర్యటించే రహదారులన్నింటినీ ఇప్పటికే శుభ్రం చేయడం పూర్తయ్యింది. డివైడర్లకు, ప్రధాన రహదారులపై వుండే మీడియం ఫెన్సింగ్‌కు రంగులు అద్దుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం యావత్తు కృషి చేస్తుంది.



భారీ బందోబస్తు

సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 19న వరంగల్‌కు రానున్న నేపథ్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నేతృత్వంలో ఇప్పటికే సభాస్థలిని అధికారులు పరిశీలించారు. పలువురు పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ అధికారులు వరంగల్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతోపాటు నయీంనగర్ బ్రిడ్జిని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ బహిరంగసభలోనే రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న ఇందిరా మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భారీగా మహిళలను తరలించడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మరోవైపు అధికార యంత్రాంగం భారీ సమీకరణకు రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే శనివారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ వరంగల్‌ను పర్యటించి సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భారీ జన సమీకరణకు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. దీంతో అధికారంలోకి వచ్చాక వరంగల్‌లో భారీ బహిరంగసభ కావడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నారు.

ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను మొగులోజు శారద,పరికి మధుకర్ అధ్యక్షతన జాగతి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య హాజరై మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్మడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో విద్య,



వైద్యం, ఉపాధిపై దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని హెద్దేవా చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని,పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్‌రెడ్డి, ఏనుగుతల నరేష్, ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్,కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్ధన్ రెడ్డి, పెరుమాళ్ళ అమరేందర్ రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింత కింది వెంకన్న, లింగాల మల్లయ్య, ఉంద్రాతి రాజు,చినురి యాకయ్య, కంకల అశోక్, కడిదల కట్టయ్య, మేకల రాజు, నమిండ్ల రవీందర్, కోరే చంద్రకళ,ఏ. మంజుల, కుక్కల రాజు, బోయిని రాజు, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు తరలి రావాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కానున్న శుభ సందర్భంలో నవంబర్ 19న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవ సభకు వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు మహిళలు రైతులు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీజీ టెస్కాబ్ క్యాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి



స్వర్ణ, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, పోలెపల్లె బుచ్చిరెడ్డి, భీమా నాయక్, కర్ర హరీష్‌రెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, తో వర్ధన్నపేట నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఈ నెల 19 వరంగల్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పర్వతగిరి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని కోరారు.

రాయపర్తి : ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, భూక్య సమ్మయ్య, చిర్ర మల్లయ్య, భగవాన్, కందికట్ల యాకయ్య, మాధవ రావు, ఓరుగంటి వెంకన్న, నర్సింహారావు, యాకుబ్,గౌస్ ఖాన్, కందికట్ల కొమురయ్య, యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్, పిరని ప్రవీణ్, కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

లీకేజీలతో మిషన్ భగీరథ నీరు వృథా

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి మండలంలో, మండల కేంద్రంలో ప్రతిరోజు నీటి సరఫరా లీకేజీమయంగా మారుతుంది. కోట్ల రూపాయలతో నిర్మించిన పైపులైన్లు తరచూ పగుళ్లు ఏర్పడి మరమ్మత్తులకు గురవుతున్నాయి. దీంతో నీరు వృతా పోయి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. లీకేజీల వల్ల కలుషితమైన నీరు పైపుల్లోకి చేరి ఆ కలుషితమైన నీరు సరఫరా కావడంతో ప్రజలు తాగి అనేక రోగాలబారిన పడుతున్నారు. మండలంలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వాలు శాశ్వతమైన మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేశారు. మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి కలెక్షన్లు ఏర్పాటు



చేయగా ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన గేట్‌వాల్వుకు లీకేజీలు ఏర్పడడం, పైపుల నాణ్యత లోపంతో పగుళ్లు ఏర్పడి మండల కేంద్రంలోని హసీనా బేకరీ ముందు ప్రధాన రహదారిపై నీరంతా వృథాగా ఏరులై పారుతున్నాయి. ఈ వృథా నీరంతా మురుగు కాల్వ లోకి చేరి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

లీకేజీలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి



లీకేజీలతో నీరంతా వృథాగా పోతుంది. దీంతో కాలినకడక వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు రోడ్డుకిరుపులా చేరి బురదగుంటలు తయారవుతున్నాయి. వీటితో పాటు నీటి సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడుతుంది. వెంటనే లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలి.

: రఘుశాల ప్రదీప్ (శ్రీ వాగ్దేవి యూత్ అధ్యక్షుడు)

లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయిస్తున్నాం



మిషన్ భగీరథ పైపులైన్ల కేజీలను గుర్తిస్తున్నాం. ఇప్పటికీ కొన్నిచోట్ల మరమ్మత్తులు చేపట్టాము. ప్రధాన రహదారిపై లీకేజీ కావడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయిస్తాం. తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాం.

ధర్మేందర్ (నల్లబెల్లి పంచాయతీ కార్యదర్శి)

ఫిజికల్ ఫిట్ నెస్ ఫస్ట్ ఆనివర్సరీ డే

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం ఫిజికల్ ఫిట్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో మొదటి ఆనివర్సరీ డే వేడుకలు సభ్యులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఫిజికల్ ఫిట్ నెస్ చేసే గ్రూప్ సభ్యులు సంవత్సర కాలంలో వారి అనుభవాలను పంచుకున్నారు. ప్రతిరోజు ఎక్సర్సైజ్ కు హాజరయ్యే వారిని, కోచ్‌లను శాలువాతో సన్మానించారు. పర్వతగిరికి చెందిన సత్యసాయి ట్రేడర్స్ అధినేత చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో గ్రూపులోని సభ్యులందరికీ గిఫ్ట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఫిట్ నెస్ గ్రూపు సభ్యులు చింతకుంట్ల సోమేశ్వర్, అక్కల రమేష్, సముద్రాల వెంకన్న, గోపాల్, దొడ్డ శ్రీనివాస్, రంగు జనార్ధన్, చిదురాల వేణుగోపాల్, వసుంధర్ ,భాస్కర్, సుధీర్, మధుకర్ రెడ్డి, బాలకృష్ణ, జనార్ధన్ సార్, హరి, లచ్చిరాం, కుమార్ పాల్గొన్నారు.



దొంతిని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

ఒక్కరూ బియ్యం దొంగ

మరొకరు సీఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగ

నవతెలంగాణ-నెక్కొండ

నాడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దగ్గర రాజకీయ ఓనమాలునేర్చుకున్న వారే నేడు రాజకీయ వ్యభిచారులుగా మారారని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎక్కడిదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రశ్నించారు. నెక్కొండలో ఆదివారం విలేకరుల సమావేశంలో అశోక్, హరీష్‌రావు మాట్లాడుతూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఒకరేమో బియ్యం (రేషన్ బియ్యం) దొంగని, మరొక్కరేమో సిఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగని విమర్శించారు. గత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రెండున్నర కోట్లు సీడీఎఫ్ నిధులను ఖర్చు చేయలేయలేక పార్టీ కార్యకర్తలకు ఇవ్వలేక మురిగిపోయాయన్నారు. అభివృద్ధి మరిచి నిధులను వినియోగించలేని ప్రభుత్వంలో ఉన్న నేతలు ఎమ్మెల్యే దొంతిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని, గత పది సంవత్సరాల పరిపాలన చేసిన బీఆర్ఎస్ నెక్కొండ మండలం, పట్టణానికి చేసిన అభివృద్ధిని చూపించాలన్నారు. ఐదేళ్లలో అధికారుల చేత చేస్తున్న పనులను వడ్డీతో సహా చెల్లిస్తామంటున్న ఓ నాయకుడు తిన్న బియ్యంను మిత్తితో కక్కించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. సీఎంఆర్ఎఫ్ అనే పథకం ఆసుపత్రి బిల్లులకు లబ్ధి చేకూరేలా ప్రజలు తోడ్పాటునందిస్తే సీఎంఆర్ఎఫ్ చెక్కులు బీఆర్ఎస్ పాలనలో నాయకులకు దొంగతనంగా లబ్ధిపొందే చరిత్ర బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు నెక్కొండను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించిన దత్తపుత్రుడు చేసిన అభివృద్ధేంటో నిరూపించాలన్నారు.సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు సుబ్బారెడ్డి, రామారపు శిరీషరాము,బక్కి నరేష్, మదాటి శ్రీనివాస్, శ్రీకాంత్, అన్వర్, సింగం ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నూతన జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించాలి

రాష్ట్రంలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి

- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు భోగేశ్వర్, కవిత

నవతెలంగాణ-కాశిబుగ్గ

సంపన్నుల పిల్లలనుండి సామాన్యుల పిల్లలు వరకు అందరూ ఒకే పాఠశాలలో చదువుకునే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కడారి భోగేశ్వర్, కవిత అన్నారు. టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భోగేశ్వర్, కవితలు మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల భారం తగ్గిస్తూ మార్పులు చేయాలన్నారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ ప్రత్యేక ఆహ్వానితులు అజయ్ బాబు ప్రతినిధులు జె.స్వామి, ఈ.వీరస్వామి, ప్రసాద్, వెంకట్, తన్వర్, బైరి స్వామి, అశోక్ పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సమావేశం అనంతరం టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా యు.అశోక్, ఈదుల వీరస్వామి ఉపాధ్యక్షులు జె.స్వామి, మల్లయ్య, ముజాహిద్ కార్యదర్శులు బొల్లంకొండ పూర్ణచందర్, సురేష్, ప్రసాద్, మానుపాటి వెంకట్, ఆడిట్ కమిటీ కన్వీనర్ బుచ్చచారి, మోహన్ సభ్యులుగా రాజన్న, జీవో కమిటీ కన్వీనర్‌గా జగన్మోహన్, మల్లికార్జున్ అకాడమిక్ సెల్ ప్రతినిధులుగా తన్వీర్, ఉమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కవిత పరిశీలకుడు భోగేశ్వర్ ప్రకటించారు.

అసంఘటిత కార్మికుల వేతనాలు పెంచాలి

-ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలో పని చేస్తున్న అసంఘటిత కార్మికులకు ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి, పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలను పెంచాలని ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్‌మిల్ ఆవరణలో చిన్నపెల్లి పోశాలు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మిల్ అండ్ హమాలి వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల శ్రమను దోచుకొని కనీస వేతనాలను అందించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు సహకరించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న డిసెంబర్ మాసముతో యాజమాన్యాలు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలు పూర్తవుతాయని అన్నారు. నూతన వార్షిక సంవత్సరానికి నిత్యవసర సరుకుల ధరలకు 40శాతం పెంచి వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న పెల్లి పోషన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు,కొమురయ్య, గుగ్గిళ్ళ రాజు, ఆ దొండ శ్రీను, యాకూబ్, రమేష్, యాకయ్య భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ పౌరుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతీపౌరుడు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని వ్యక్తి ఆరోగ్యం గా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం హను మకొండ హంటర్‌రోడ్‌లోని ఆకృతి అవెన్యూ అపార్‌మెంట్‌లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన ఉచిత మెగావైద్యశిబిరాన్ని సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో 100మందికి బీపీ,షుగర్,ఈసీజీ తదితరపరీక్షలనుఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు అవసరమాగు తగు పరీక్షలను చేయించుకోవాలన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ వారు ఈ విధంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ శిబిరంలో ఆకృతి అపార్ట్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, శ్రీధర్ యాకయ్య, సంపత్‌రావు, రవీందర్‌రెడ్డి విష్ణువర్ధన్ అదేవిధంగా అభయాంజనేయస్వామి కాలనీ కమిటీ అధ్యక్షులుపేరుకారి శ్రీధర్‌రావు, కార్యదర్శిబోయినపల్లి దేవేందర్ రావు, సభ్యులు ఓంప్రకాష్, భద్రయ్య చౌదరి, తుమ్మల రాం గోపాల్, గుజ్జు కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో స్నేక్ క్యాచర్ మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తిలో స్నేక్ క్యాచర్ మిస్సింగ్ మిస్టరీ వీడింది. పదమూడు రోజులుగా కనిపించకుండా పోయిన యువకుడు పాముకాటుతో మృత్యువాత పడినట్లు పోలీసులవిచారణలో తేలింది. ఎస్సై గోదావరి రాజ్‌కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన పుల్ల నాగరాజు (22) అలియాస్ నాగులు స్నేక్ క్యాచర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 3న ఎల్కతుర్తిలోని ఓ ఇంటిలో నాగుపాము దూరిందని తెలియడంతో వెళ్లి పామును బంధించి, బయట వదిలిపెట్టాడు. ఈ క్రమంలో నాగుపాము నాగులును కాటు వేసింది. దీంతో అపస్మారక స్థితికి చేరుకున్న నాగులును స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించి వరంగల్ ఎంజీఎంకు తరలించి వార్డులో అడ్మిట్ చేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు స్నేహితులు, దూరపుబంధువులు ఎంజీఎం వెళ్లగా ఆపేరుతో ఎవరూ ఎంజీఎంలో జాయిన్ కాలేదనే సమాధానం వచ్చింది. అతడు ఎంజీఎం నుండి క్షేమంగా వెళ్లిపోయాడని భావించిన స్నేహితులు ఈ విషయాన్ని వదిలేశారు.

నాలుగురోజుల క్రితం ఓ నాగుపామును పట్టే విషయంలో నాగులు ప్రస్తావన వచ్చి నాగులు ఏమయ్యాడోనని స్థానికులు ఆరాతీశారు. దూరపు చుట్టాలను కలిసినా సమాచారం లేకపోవడంతో, ఎల్కతుర్తి ఎస్సైని సంప్రదించారు. వారు ఎంజీఎంకు వెళ్లి ఆరాతీయగా, నాగులు పాముకాటుకు గురై చికిత్స పొందుతూ ఈనెల 3న రాత్రి మృతి చెందాడని, గుర్తు తెలియని వ్యక్తిగా భావించి, ఈ నెల 11న వరంగల్ మునిసిపల్ సిబ్బందికి డెడ్‌బాడీ అప్పగించి ఖననం చేసినట్లు ఎస్సై తెలిపారు. అనాథ యువకుడిని చేరదీసిన గ్రామస్తులు నాగులు చనిపోయాడనే విషయం తెలుసుకుని కన్నీటిపర్యంతమయ్యారు.

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కానివ్వం



నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగబోనియమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బండి అశోక్ అన్నారు . ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం బండి అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పెద్దఎత్తున మాలలను చైతన్య పరుస్తామని అన్నారు. ఎస్సీలను ఎబీసీడిలుగా వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం జరిగిన పరిణామాలను మాలలను ఆయన వివరించారు. డిసెంబర్ ఒకటో తారీఖున జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గా వంగేటి సత్యనారాయణ, సిరిమిళ్ళ రవీందర్, వంగేటి సత్యం, పెంతలరవి, లు ఉన్నారు. అలాగే మండలంలోని నీరు కుళ్ళు గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కన్వీనర్‌గా నేతకాని వనయ్య, కో-కన్వీనర్‌గా నేతకాని పైడి, వంగేటి రవికుమార్, కిన్నెర రాజేందర్, సిరిమళ్ళ రాజేందర్, వంగిటి మానస, సిరిమళ్ళ కల్పన, దాసరి కవిత ఉన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈ నెల 19న మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు, నయీమ్ నగర్ బ్రిడ్జి, పలు అభివద్ధి పనులకుశంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో అదేవిధంగా ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో మహిళలతో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ చరిత్రలో చారిత్మాకం నిలుస్తుంది 9 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేవలం 11 నెలల్లో జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసే దిశగా పార్టీ క్యాడర్ సమన్వయంతో పని చేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని రంజిత్ రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు.

నేడు అటవీశాఖ భూముల సర్వే

నవతెలంగాణ-ధర్మసాగర్

హన్మకొండ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ సెక్షన్ (4) ఫారెస్ట్ యాక్ట్ 1927 ప్రకారం నమోదైన సర్వే నంబర్లను,ఫారెస్ట్ భూముల గురించి హద్దులు ఏర్పాటు, సర్వే డిమార్కేషన్ చేయుటకు ఈనెల 18 సోమవారం నుండి హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండలంలోని దేవునూరు, ముప్పారం గ్రామాల్లో, వేలేరు మండలంలోని ఎర్రవెల్లి గ్రామము, ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామం, భీమదేవరపల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో సర్వేఉంటుందని తెలిపారు. నాలుగు మండలాలకు సంబంధించిన ఇనుపరాతి గట్టులోని ఫారెస్ట్ భూములలో నోటిఫై చేయబడిన సర్వే నంబర్లలో డిమార్కేషన్, హద్దులను నిర్ణయించుటకు ఫారెస్ట్ అధికారులతో టీములు ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

దీనికి సంబంధించి అర్హులైన రైతులు రేపటినుండి ఆయా గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ వారు తెలిపారు. ఈ సర్వేకు ఆయా గ్రామాలకు చెందిన చుట్టుప్రక్కల రైతులు వారి వారి హద్దులు చూసుకొనుటకుగాను, సర్వే టీంలకు సహకరించగలరని రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ సందర్భంగా ప్రకటనలో కోరినారు. స్థానిక నాయకులు, విద్యావంతులు, మేధావులు సహకరించాలన్నారు.

సీఎం సభకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈనెల 19న మంగళవారం వరంగల్ నగర పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల మైదానంలో ఇందిరామహిళాశక్తి బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంతాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి కాళోజీ కళాక్షేత్రం, గ్రౌండ్ ఆవరణను కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తాణాజీ వాకడే, కుచన రవలి, పుల్లా పద్మావతి కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జీఎస్ఆర్

- 11 నెలల్లోనే రూ.18 వేల కోట్ల రుణమాఫీ
- చేపడుతున్న పనులను ప్రజలకు వివరించాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వీ కేకే ఫంక్షన్‌హాలులో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కేవలం రూ.10వేల కోట్ల రుణమాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 11 నెలల కాలంలో రూ. 18 వేల కోట్ల రుణమాఫీని ఏకకాలంలో చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రవాణా ఖర్చులను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకంలో కూడా ప్రజలకు పరోక్షంగా సేవలందిస్తుందని అన్నారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని, ప్రభుత్వం పరోక్షంగా చేస్తున్న సేవలను ప్రజలకు వివరించాలన్నారు. రుణమాఫీ అందని రైతులకు కూడా అతిత్వరలో రుణమాఫీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలపై ఈనెల 19న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలంలో నుండి 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని, ఐకెపి ఆధ్వర్యంలో కూడా వెయ్యి మంది మహిళలు రానున్నట్లు తెలిపారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.

ఈ సమావేశంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు వైద్యుల వెంకటరాజిరెడ్డి, శానం కుమారస్వామి, పరకాల ఎం సి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, నాయకులు వైనాల కుమారస్వామి, బాసాని శాంతా రవి, చింతలరవిపాల్, మారపల్లి వరదరాజు, చిందం రవి, బాసాని మార్కండేయ, సాదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి : రేవూరి

నవతెలంగాణ-పరకాలటౌన్

ఈనెల 19న హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగే ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నందున పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, సుఖసంతోషాలతో ఎలాంటి తగాదాలకు తావులేకుండా ఉంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీకార్యకర్తపై ఉందన్నారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కొరకు భూములు ఇచ్చిన భూ నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని భారీ బహిరంగ సభలో ఈ కుటుంబాల అందరికీ సీఎంచేతుల మీదుగా ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు చేయలేని పనులను 9నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిచూపిందన్నారు.



రైతురుణమాఫీపై బీఆర్ ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలాన్ని తిప్పి కొట్టాలన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గ ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, దొమ్మాటి సాంబయ్య, పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలి

- దళితులను అణిచివేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-వేలేరు

స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్యపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ జెడ్పీటీసీ చాడ సరిత, మాజీ వైస్‌ఎంపీపీ సంపత్, మండల ఇంచార్జి భూపతిరాజు,అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మట్లాడుతూ కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఇనుపరాతి గుట్ట సమీపంలోని ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండదండలతో ఆక్రమించుకుంటూ ప్రశ్నించిన తమను స్థాయిని మరిచి మాపై, మా నాయకుడిపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టెక్స్‌టైల్ పార్కు పరకాలకు వెళ్లడానికి కడియం కుట్ర రాజకీయాలే కారణమన్నారు. నీతినిజాయితీ అని నీతులు చెప్పే కడియం శ్రీహరికి వేలకోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. స్వరాష్ట్రం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరిన రాజయ్య తన ఎమ్మెల్యే పదవీని తణప్రాయంగా వదిలేసి పార్టీ మారాడని, కడియంకు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి తన ప్రధాన అనుచరులతో రాజయ్యపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయిస్తున్నాడని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెపుతున్న కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరి ఇంత వరకు ఒక్క అభివృద్ధి పనికి శంకుస్థాపన చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లో మండల కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తానని చెప్పి ఇంతవరకు వాటి ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు.

ఈ సమావేశంలో మండల కో-ఆర్డినేటర్ గొవింద సురేష్, నాయకులు జానీ, వీరయ్య, మహేందర్,రాజు,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే సహించేది లేదు

నవతెలంగాణ-వేలేరు

అవినీతి మాజీ ఎమ్మెలే రాజయ్య తొత్తులైన మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే సహించేది లేదని వేలేరు గ్రామ మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, మండల కాంగ్రెస్ అద్యక్షులు కత్తి సంపత్ హెచ్చరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇనుపరాతిగుట్ట పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు కడియం శ్రీహరి వర్గయులు కాచేస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేయడం మండల బిఆర్ఎస్ నాయకులకు తగదని హెచ్చరించారు. ఇనుపరాతి గుట్ట భూములు ధర్మసాగర్ మండలంలోని ముప్పారం నుండి ఎల్కతుర్తి మండలం వరకు వ్యాపించి ఉన్నాయని ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించిన కడియం శ్రీహరి సహించరని తెలిపారు. గుట్ట సమీపంలో పట్టాభూములు ఉన్నాయని ఆ భూములు తమవని కొందరు రైతులు కడియం శ్రీ హరిని సంప్రదించగా అటు ఫారెస్ట్ అధికారులతో, రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించి పట్టా ఉన్న రైతులకు వ్యవసాయ నిమిత్తం వారికి మేలు చేయడానికి కడియం శ్రీహరి నిష్పక్షపాతంగా కృషి చేస్తున్నారన్నారు. రైతుల నుండి మంచిపేరు కడియం శ్రీహరికి రావడాన్ని ఓర్చుకోలేని తొత్తులు అసత్య ఆరోపణలు చేస్తూ కడియం శ్రీహరి పై అవాకులు చవాకులు పలుకుతున్నారని ఖబర్దార్ అంటూ వారిని హెచ్చరించారు.

వేలేరు మహిళా మాజీ జెడ్పిటిసి అక్రమాలు, అక్రమ మొరము దందాలు చేసి వారికి వత్తాసుపలికి అధికారులను బదిలీ చేయించిన విషయం మండల వ్యాప్తంగా తెలుసన్నారు. అప్పటి ఎమ్మెల్సీ, నేటి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెల్లెల్ని అని చెప్పుకుంటూ ఎన్ని అవినీతి అక్రమాలు చేసిందో తమకు తెలుసని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడిని అని చెప్పుకుంటూ పనికిరాని ఒక వ్యక్తి కడియం శ్రీహరిని అతని అనుచరులను కుక్కలని విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సంపత్, మాజీ కుడా డైరెక్టర్ బిల్లయాదగిరి, నాయకులు లక్ష్మణ్‌నాయక్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మార్నేని

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, స్థానిక నాయకులతో కలసి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.మల్క రమేష్ కుమార్తె వివాహానికి, కక్కిరాలపల్లి పడిదల సమ్మారావు కుమారుని వివాహానికి, బొల్లపెల్లి రాజేష్ చెల్లెలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అజీజ్‌ఖాన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రెండవసారి నియ మితులైన మహమ్మద్ అజీజ్ ఖాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రెండవసారి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయసీతక్క, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిలకు, సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు



మండల వనమాలకనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇలాస రపు రాజుగౌడ్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు దుసరి అఖిల్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఒంటిమామిడిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర మల్లమ్మ మృతి చెందగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేదిరెడ్డి, బొమ్మెనేని రాకేష్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గిరుక రాజు, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ మండల అధ్యక్షులుగా రజనీకాంత్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూర్ మండల డీఎస్‌పీ కమిటీ అధ్యక్షులుగా బాగాజీ రజనీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారాధన్ మహారాజ్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం డిఎస్పీ మండల నూతన కమిటీ ఏకగ్రివంగా ఎన్నుకోవడం జరిగింది. డిఎస్పీ మండల అధ్యక్షులుగా బాగాజి రజనీకాంత్, మండల ఉపాధ్యక్షులుగా ,పరికి శివ,మండల ప్రధాన కార్యదర్శిగా అర్షం చిరంజీవి, మండల కోశాధికారిగా మైదం శ్వేత, మండల కార్యదర్శి మాదాసి రాహుల్ ఏకగ్రివంగా ఎన్నికయ్యారు.

క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగా-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండలం భీమారంలో గల కమల్ జిమ్ సెంటర్‌లో శిక్షణ పొందిన క్రీడాకారులను ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తమిళనాడులో ఈ నెలలో 22, 23 జరిగే సౌత్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ కి తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురు ఎంపికయ్యారు. కోచ్‌కమల్ నేషనల్ జిమ్ భీమారంలో శిక్షణ తీసుకుంటున్నారు. హనుమకొండ జిల్లాకు చెందిన 52 కేజీల విభాగంలో వాస్కుల నీషంక, 74 కేజీల విభాగంలో దొంగల పవన్,105 కేజీల విభాగంలో సిద్ధ బోయిన ప్రణయ్‌ను కోచ్, హనుమకొండ జిల్లా సెక్రెటరీ సంఘాల కమల్ ను తెలంగాణ రాష్ట్రానికి వర్ధన్నపేట నియోజకవర్గానికి హనుమకొండ జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని, పథకాలు సాధించి క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ మునిపల్లి గ్రామానికి చెందిన ఉచిత కుమారస్వామి ఇటీవల గుండెపోటుతో మరణించారు. అతని బాల్య మిత్రులు, ఎస్ఎస్‌సీ-2005 బ్యాచ్ మిత్రులు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికీ మిత్రులందరూ కలిసి రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బ రవేన కరుణాకర్, ఉజ్జేతుల రాకేష్, బండి సురేష్, బండి సతీష్, మాదాసి రా జేష్, గడ్డం పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెప్టెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ నాడు దేశంకోసం, మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమం కోసం, అలుపెరగని పోరాటం చేసి కెసిఆర్‌కు అండగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకుడు మన కెప్టెన్ లక్ష్మీకాంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, నాయకులు తంగెడ నగేష్, కడారి రాజు, తంగేడ మహేందర్, గోల్లే మహేందర్, గుండేటి సతీష్, సాతూరి శంకర్, మదార్, వేముల సమ్మయ్య, ఐలయ్య, కమలాకర్ రావు ,రాజేశ్వర్ రావు, హింగే భాస్కర్, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన రాజేష్‌రెడ్డి వివాహ వేడుకల్లో ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మాదాసి శ్రీధర్, మండల నాయకులు తనుగుల సందీప్,రామగిరి అశోక్‌లు ఎస్సై రాజేష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
సోమవారం నవంబర్ 18, 2024

ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్


26 ఏండ్లుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ నవ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తనదైన శైలిలో వార్త కథనాలు రాస్తూ, ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా సామాన్య జర్నలిస్టుగా సేవలందిస్తున్నాడు కాత్రివుల లచ్చయ్య యాదవ్. ఆయనను జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా మండలంలోని రాపెల్లి కోట గ్రామంలో శనివారం రాత్రి యువ నేస్తం స్వచ్ఛంధసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కాత్రేవుల నవీన్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో రాపల్లికోట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కె లచ్చయ్యయాదవ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. సేవలను గుర్తించి సన్మానించడం పట్ల స్వచ్ఛందసంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన కొట్టెం పెద్ద సమ్మయ్య శనివారం రాత్రి తన పొలానికి నీళ్ల పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరంట్ షాక్ గురై మృతిచెందాడు. కుటుంబ యజమాని లేకపోవడంతో ఆ కుటుంబం దిక్కు లేకుండా పోయిందని, పేద రైతు అయినా సమ్మయ్య కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదు కోవాలని సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్, జగ్గన్నగూడెం నాయకులు దబ్బాగట్ల శోభన్ ఆదివారం ప్రభుత్వాన్ని కోరారు.



రేపు హన్మకొండలో 'ప్రజా పాలన' విజయోత్సవ సభ

విజయవంతం చేయాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 19న ఇందిరా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఆదివారం మేడారం వనదేవతల సన్నిధిలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా డిసెంబర్ 9వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ హనుమకొండ నగరాలలో విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా 22 జిల్లాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 19న ఓరుగల్లుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు



ముఖ్య నేతలు హాజరు కానున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ



ములుగు : ములుగు మండలం లోని బంజారు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచెం రఘు భార్య ఇటీవల మరణించింది. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో జరుగుతున్న సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, ఎలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా కచ్చితంగా నమోదులు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న సమాచారం, నమోదు విధానాన్ని స్వయంగా తనిఖీ చేసి అభినందించారు. సర్వేలో సేకరించిన డేటా నమోదులో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమాచార సేకరణ ఫారాలను పకడ్బందీగా భద్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిట సర్వే నోడల్ అధికారి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-గణపురం

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని పరిశీ లించారు. రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చే ముందు తాలు, చెత్త, రాళ్ల లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. తద్వారా తక్షణమే కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అధికారులను ఆదే శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, మంచినీరు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ఓపిఎంఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ట్యాగింగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్ఓ శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డీఎస్పీ సంపత్ రావు, సిఐ మల్లేష్, పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్, కొనుగోలు కేంద్రం సీఈఓ సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ఒద్దులపల్లి, గణపురం, మైలారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం తగిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉన్నదుందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్‌రావు, సిఐ మల్లేష్, పిఏసీఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, తదితరులు పాల్గొన్నారు.



21న ముదిరాజ్ మహాసభ దశాబ్ధి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 21న ముదిరాజ్ మహాసభ దశాబ్ధి ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్, జిల్లా నాయకుల ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్, తాడిచర్ల కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు,కారుపాకుల శంకర్, ఆకుల నరసింగం, గోస్కుల లక్ష్మయ్య,ముద్రవేణి కిష్టయ్య,కుంట సదానందం, చొప్పరి రాజు, జోడు చంద్రయ్య,రాజబాబు సదానందం రాజయ్య ఓదేలు, భూమయ్య సతీష్, ,ప్రశాంత్ శ్రావణ్, రాకేష్, ,మహేష్ పాల్గొన్నారు.

అంధకారంను తొలగించే దీపాలు 'పుస్తకాలు'

- రిటైర్డ్ ఎంఈఓ పగడాల ఐలయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పుస్తకాలు అంధకారంను తొలగించే దీపాలు అని రిటైర్డ్ ఎంఈఓ పగడాల ఐలయ్య అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం పట్టణంలోని విద్యార్థులకు పుస్తక పఠనం-ప్రయోజనాలు అనే అంశంపై, కళాశాల విద్యార్థులకు, జాతీయ సమైక్యత-యువత కర్తవ్యం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పగడాల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ... పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందిచుకోవచ్చని అన్నారు. మనో విజ్ఞానం, మనశ్శాంతి, ఉల్లాసం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, రాజ్‌కుమార్, గ్రంథాల సిబ్బంది టి చంద్రమౌళి, పి రవీందర్ , బి రాకేష్, కె మంజుల పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, సంఘ మిత్ర కళాశాలలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను అనుసరించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 17 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు పరీక్షా కేంద్రాల సిఎస్‌లు పాల్గొన్నారు.

ఐదు కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతం

గణపురం : గణపురం మండలంలోని ఐదు సెంటర్‌లలో గ్రూప్-3 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల. జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల, చెల్పూర్ లోని జిల్లా జిల్లా పరిషత్ పాఠశాల, కేటీపీపీ లోని డీఏవీ పాఠశాల, గాంధీనగర్ గ్రామంలోని సిఎస్ఐ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ అశోక్



కుమార్ జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఓఎస్‌డి బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు, సీఐ మల్లేష్, ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గాంధీ నగర్ గ్రామంలోని సీఎస్ఐ పాఠశాలలో 216 మందికి 136 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 80 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 216 మందికి 140మంది పరీక్షలు రాయగా 76మంది హాజరు కాలేదు. టిఎస్ మోడల్ పాఠశాలలో 216 మంది కి 132 పరీక్షలు రాయగా 84మంది హాజరు కాలేదు. డీవిఏ హై స్కూల్‌లో 216మందికి 155మంది పరీక్షలు రాయగా 67మంది హాజరు కాలేదు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చెల్పూర్ 216 మంది విద్యార్థులకు 155మంది విద్యార్థులు పరీక్ష లు రాయగా 61మంది హాజరు కాలేదని తెలిపారు.



జిల్లా కేంద్రంలో కంటి వైద్య శిబిరం

- బీఆర్ఎస్ రాష్ట నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న అధ్యర్యంలో ఆదివారం నాలుగోవిడత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమానికి ఆదర్శంగా తీసుకొని ఈ క్యాంప్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రజల నుండి విశేష స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవా చేయడమే తమ అంతిమ లక్ష్యం అన్నారు. ప్రజాక్షేమం కొరకు మరెన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేస్తానని అన్నారు. 400మందికి పరీక్షలు నిర్వహించగా 120 మందికి కంటి ఆపరేషన్ అవసరముందని అన్నారు.



ప్రజా పాలన విజయోత్సవ సభ జయప్రదం చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 19న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే ఇందిరా మహిళ శక్తి సదస్సు, ప్రజా పాలన విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రేగ కళ్యాణి హాజరై మాట్లాడారు. 19న జరిగే సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. సభను విజయవంతం చేయాలని మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. గత సంవత్సరం డిసెంబర్ 7కి తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను అంతం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టి సంవత్సరం పూర్తవుతున్న శుభ సందర్భంగా సభ ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే ములుగు జిల్లాలోని మహిళా నాయకులు అందరూ ఐకమత్యంతో పని చేసి సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గోవిందరావుపేట, పస్రా, బుస్సాపూర్, చల్వాయి కర్లపల్లి గ్రామాలకు చెందిన 9మంది లబ్ధిదారులు సరోజన(రూ.60000), భరత్ (రూ.60,000), ఎన్ సరస్వతి (రూ.37,500),(7,000),(23,500), పి. శ్రీజ(రూ.42000), సర్దార్ సింగ్(రూ.60,000), ఎస్. మేఘన (రూ.23,500), అజీమున్నిస(రూ.40,000), ఎస్తేర్ (రూ.55,000), విజయ(రూ.7,000)కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం వారికి కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ చెక్కులు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, జిల్లా నాయకులు వేల్పుగొండ పూర్ణ, గ్రామ అధ్యక్షులు ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

- మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని ఉమ్మడి బాగిర్థిపెట గ్రామంలో గౌడ కులస్తుల రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని నూతనంగా నిర్మించారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల నాయకుడు పెండేల ఉపేందర్ కులస్తులతో కలిసి ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలంతా సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని అన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగిర్తీపేట ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రాములు, ఉపాధ్యక్షుడు శ్రీపతి భిక్షపతి, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సభ్యులు మాటూరి తిరుపతి, మెరుగు బాపు, బోనగని తిరుపతి, శ్రీపతి రాజు, మెరుగు రజినీకాంత్,జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమండ్ల తిరుపతి, కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం వెంకటస్వామి, సాబిర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత.. ఇద్దరై కేసు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన నూనవత్ రాజశేఖర్, రాళ్ల బండి లక్ష్మణ్ నిషేధిత గుడుంబా విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. మహదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో బస్టాండ్‌లో తనిఖీ చేపట్టారు. 10 లీటర్ల నిషేధిత గుడుంబా తో సదరు వ్యక్తులు పట్టుబడ్డారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపైకేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ తెలిపారు.



మేడారంలో సందర్శకుల సందడి

- మనదేవతలకు ప్రత్యేక మొక్కులు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారానికి ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. వనదేవతల దర్శనానికి సందర్శకులు భారీగా తరలిరావ డంతో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం సందడిగా మారింది. వేలాదిగా దూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మహారాష్ట్ర నుండి వేలాదిగా సందర్శకులు తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు సమర్పించి, తల్లుల గద్దెలకు చేరుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి

నవతెలంగాణ-మంగపేట



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లిపల్లి శివయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల స మావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జయరాం రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వకోలేక బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల లోనే జాబ్ క్యాలెండర్‌ను ఇచ్చిందని సమగ్ర సర్వేతో కులగనన ద్వారా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్‌లు పెంచాలని నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. జనవరి 1నుండి రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కూడా ఇవ్వబోతున్నట్లు చెప్పాడు. ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తున్నట్టు చెప్పారు. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివరావు, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చదా మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, శేషగిరి పాల్గొన్నారు.

ఏజెన్సీలో విరాజిల్లుతున్న విద్యాకుసుమాలు

- మొన్న పోలీస్ డిపార్ట్మెంట్,
- నేడు గ్రూప్-4 ఫలితాల్లో యువత ప్రతిభ
- 8మందికి పైగా ఉద్యోగాలు

నవతెలంగాణ- ములుగు

ఏజెన్సీలో విద్య కుసుమాలు విరాజిల్లుతున్నా యి. మొన్న వెలువడిన పోలీస్ డిపార్ట్మెంట్, ఇప్పు డు గ్రూప్-4 ఫలితాల్లో ఏజెన్సీలో యువత ప్రతిభ 8మందికి పైగా ఉద్యోగాలు సాధించారు. మొన్న ప్రకటించిన గ్రూప్ -4 ఫలితాల్లో ములుగు మం డలం సర్వాపూర్ శ్రీరామ్ నగర్‌కు చెందిన జంగేటి ప్రణయ్‌రాజ్‌కు రెవిన్యూ డిపార్ట్మెంట్‌లో, పెగడపల్లి గ్రామానికి చెందిన పత్రీ వికాస్‌కు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సంపాదిం చారు. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ గుండెబో యిన రవిగౌడ్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి డీఎస్సీ పోలీస్ డిపార్ట్మెంట్, గ్రూప్-4లో ఉద్యోగం సంపాధించడం అభినందనీయమని అన్నారు. వీరి స్ఫూర్తితో ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థులు పట్టు దలతో చదివి ఉన్నతస్తాయికి ఎదగాలని అన్నారు. ఈ పది నెలల వ్యవధిలో ఏజెన్సీ లోని గ్రామాల్లో సుమారు 8మందికి పైగా టీచర్, పోలీస్ డిపా ర్ట్మెంట్ గ్రూప్-4లో ఉద్యోగాలు సాధించడం, వారు అందరు సర్వాపూర్‌లో ఉన్నా వాణి పబ్లిక్ పాఠశాల లో పూర్వ విద్యార్థులు కావడం అభినందనీయమని రవిగౌడ్ అన్నారు.





రైతుపై ఎలుగుబంటి దాడి

- తీవ్రంగా గాయపడిన రైతు నారాయణ
- భయాందోళనలో ప్రజలు



నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయ బావి వద్దకు వెళ్ళుచున్న రైతుపై తెల్లవారుజామున ఎలుగుబంటి దాడి చేసిన ఘటన ఆదివారం మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామ శివారు రేగుల గడ్డ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం రేగులగడ్డకు చెందిన రైతు ముస్కు నారాయణ వ్యవసాయ బావి వద్దకు వెళుతుండగా పరిసర ప్రాంతాల్లో మాటువేసిన ఎలుగుబంటి ఒక్కసారిగా దాడి చేయడంతో తలపై భాగంలో తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. ఎలుగుబంటి దాడిలో గాయపడిన నారాయణ ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించామని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల పరిసర ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరిస్తూ ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఎలుగుబంటిని పట్టుకోవాలని రైతులు కోరారు.

నునావత్ రాజశేఖర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెరగ్రామానికి చెందిన నునావత్ లలితరాజు దంపతుల కుమారుడు నునావత్ రాజశేఖర్ డాక్టరేట్ సాధించాడు. రాజశేఖర్ 'డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ అనలైటికల్‌మెథడ్స్ ఫర్‌ది క్వాంటిఫికేషన్ ఆఫ్ సింథటిక్ అనలాగ్స్‌విజ్, ఇంప్యూరిటి ప్రొఫైలింగ్ ఇన్ హెర్బల్ ఫార్ములేషన్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు జెఎస్‌ఎస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మైసూరు, ఫార్మస్యూటికల్ అనాలసిస్ విభాగంలో డాక్టరేట్ ను ప్రధానం చేసింది. జెఎస్‌ఎస్ కళాశాలలోని ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణవేణి నాగప్పన్ ఆధ్వర్యంలో సీనియ ర్ రీసెర్చ్‌ఫెలోగా ఆయన తన పరిశోధనలు చేసారు. హెర్బల్ అండ్ డైటరీ ప్రోడక్ట్స్ కల్తీలో వాడబడే హానికర రసాయనాలను గుర్తించే విధానం, వాటి మోతాదును కనుగొనే విధానాన్ని రాజశేఖర్ అభివృద్ధి చేసారు. రాజశేఖర్ రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందినందుకు రాజశేఖర్ ను గ్రామస్థులు, మిత్రులు అభినందించారు.

నిరుపేద కుటుంబాలకు సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య 50 కిలోల బియ్యాన్ని ఆదివారం అందజేశారు. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో, వారి ఆదేశాల మేరకు పాలకుర్తి గ్రామానికి చెందిన పెద్దూరిఅశోక్, జంపాలమహేందర్‌లు ఇటీవలే మృతి చెందడంతో మృతుల చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఒక్కోకుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, డాక్టర్ గద్దల యాకసోమయ్య, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్‌మహాజన్, గాదెపాక శ్రీధర్, గాదెపాక రాములు, యాటల ప్రేమ్జీత్, జంపాల కృష్ణ, ముక్కెర సోమయ్య, జంపాల సోమేశ్వర్, కు టుంబ సభ్యులు పెద్దూరి ఆనంద్, పెద్దూరి రమేష్, పెద్దూరి ఆదిత్య, పెద్దూరి అభిజ్ఞ, పెద్దూరి మంగ, జంపాల సోమయ్య, వీరమ్మ శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సారయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల సారయ్యను నియమిస్తూ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ఆదివారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగు చిరంజీవి, శ్రీరామ్ సుధాకర్, దేవసాని కపాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని నాయకుల పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంగిలి సత్యనారాయణ తల్లి యాదమ్మ శనివారం మరణించారు. ఆదివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి కాంగ్రెస్‌నాయకులు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటుగా మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ , జీడికల్ ఎండోమెంట్ చైర్మన్ ఏలే మూర్తి ,గ్రామానికి చెందిన నాయకులు నియోజకవర్గం యువత అధ్యక్షులు బస్వాగని అనిల్ గౌడ్, మండల యువత అధ్యక్షులు చిటకోరు సంపత్, మాజీ సర్పంచ్ బస్వాగని ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ చిటకోరు సంజీవులు, పాక్స్ డైరెక్టర్ కిష్టారెడ్డి, జీడికల్ డైరెక్టర్ నరేష్, బొమ్మెళ్ల మల్లేష్, బండ అంజయ్య, ఎంగాలి నర్సిములు, కొత్త అంజయ్య. బొమ్మెళ్ల యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రానికి చెందిన శివశంకర్ ఫర్టిలైజర్స్ యజమాని పిన్న మంజుల సురేందర్ల కుమార్తె ప్రవళిక వివాహం జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ లో ఆదివారం జరుగగా నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వివాహాది శుభకార్యంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, నాయకులు రమణారెడ్డి, బోడిగం చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు

వైభవంగా పోతరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో కంఠమహేశ్వరస్వామి ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పో తరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన, హెూమం, మహా అన్నదాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ దంపతులు విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి, హెూమం నిర్వహించారు, ఆలయ నిర్మాణం, అభివద్ధికి సహకరించిన శ్రీకాంత్‌ను గౌడ కులస్తులు, స్థానికులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గొడిశాల బిక్షపతి, మామిండ్ల రాములు, పెదగోని శ్రీనివాస్‌గౌడ్, కారుపోతుల నారాయణ, మేకపోతుల ఆంజనేయులు, బాల్దే వెంకటమల్లయ్య, తీగల దయాకర్, బస్వ మల్లేష్ గౌడ్, కోతి ప్రవీణ్ గౌడ్, తీగల సత్యనారాయణ, పరిదుల భాస్కర్, దేశగాని నాగరాజు, సోమన్న, తండా రమేష్ గౌడ్, వడ్లకోండ వినయ్ గౌడ్, చంద్రగిరి సంపత్ గౌడ్‌లు పాల్గొన్నారు.

పార్టీ పూర్వవైభవానికి సైనికుల్లా పనిచేయాలి

టీడీపీ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ విద్యాసాగర్‌రావు



నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామాల్లో టీడీపీకి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ విద్యాసాగర్‌రావు, సభ్యులు పుట్ట రజనీకాంత్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన టీడీపీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు సోమ నరసయ్య అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. దేశంలో ఏ పార్టీ చేయలేని విధంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి రూ.5లక్షల బీమా ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సైనికులు స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు ప్రసాద్ బాబు, మేకల రమేష్,మదిరెడ్డి ధర్మారెడ్డి,శ్రీనివాస్, ఎల్లస్వామి, కలకొట రమేష్,దామోదర్, బికపతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బోనస్‌తోపాటు ధాన్యం చెల్లింపులు షురూ

- మాటనిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే సన్న రకం ధాన్యం అమ్మితే క్వింటాల్ కి మద్దతు ధర రూ.2320తో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుందని, ఈ ఖరీఫ్ సీజన్ కు గాను నవంబర్ 16న రైతులకు బోనస్ డబ్బులను ప్రభుత్వం విడుదల చేసిందని, దీంతో సన్నాలు సాగు చేసిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఆరుగాలం శ్రమించి పండించే పంటకు న్యాయం జరిగిందని సంబర పడుతున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా ఎప్పటికప్పుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన తగు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మంత్రివర్యుల ఆదేశాల మేరకు అధికారులు ఎప్పటికప్పుడు అన్ని కేంద్రాలను సందర్శించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు.

జనగామ జిల్లాకి సంబంధించి 74,297 ఎకరాల్లో సన్నరకం, 1,31,529 ఎకరాల్లో దొడ్డు రకం, మొత్తం 2,05,926 ఎకరాల్లో రైతులు వరి సాగుచేసారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 181 కేంద్రాలని ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతీ కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉండాలిసిన యంత్రాలు, రైతులకు కనీస మౌలిక సదుపాయాలను నిర్వాహకులు ఏర్పాటు చేసారన్నారు. ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగేలా, అదే విధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓఎంపీఎస్‌లో అప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు ప్రతీ రోజు అదనపు కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి.. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

ఇప్పటివరకు 5839 మంది రైతులు నుంచి 30974 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేశామని, అలాగే 645 మంది రైతుల నుంచి సన్నరకం 2847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. మొత్తం 6484 మంది రైతులకి మద్దతు ధర చెల్లింపులతో పాటు అలాగే సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500లతో కలిపి రైతులఅకౌంట్‌లో డబ్బులు జమఅయ్యాయాయన్నారు. ఇప్పటివరకు రూ.50 కో ట్ల నగదు దొడ్డురకం ధాన్యంకి, 33 లక్షలు సన్న రకం ధాన్యం కి చెల్లింపులు పూర్తి అయ్యాయని తెలిపారు. రెండు రోజుల్లో ఆన్లైన్ ప్రక్రియ పూర్తి కాగానే మరో 28 కోట్లు రైతుల అకౌంట్ లో జమ కానున్నాయని కలెక్టర్ తెలియజేసారు. జిల్లా లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు రైతులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు

జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు





నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల ఖాళీలలోని నియామకాల కోసం గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు జరిగిన పరీక్ష కి 5446 మంది అభ్యర్థులకు గాను 3107 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలను ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ జిల్లాలోని ఏబివి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ -3 పరీక్ష కేంద్రాన్నిసందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కనక రాజును ఏర్పాట్లపై మౌలిక వసతుల కల్పనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఇలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపి రామ్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు, తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్‌లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు భారీఎత్తున తరలిరండి : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన ప్రతిదీ ప్రజల కోసమేనని, అధికారంలోకి వచ్చాక ఏం చేశామో, రాబోయే రోజుల్లో ఏమి చేస్తామో ప్రజలకు వివరించేందుకే ఈ నెల 19న ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సభకు అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు.ఎందరో అత్మ బలిదానాల త్యాగమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుఅని, అందుకే వారి త్యాగాలను గుర్తు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన డిసెంబర్ 3న ప్రజా విజయోత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజయోత్సవంలో భాగంగా ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు కోటి పది లక్షల మంది లబ్ధి పొందారని, 500 కు వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని, రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామని, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు వివరించారు.

సీఎం సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారావు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, డాక్టర్ రాజమౌళి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణఅధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా కష్టస్వామి, ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, కట్ట కష్ణ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యాధారాలతో నిరూపిస్తే రాజీనామా : ఎమ్మెల్యే కడియం

- రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా..
- ఓడితే రాజకీయాల నుంచి తపుకుంటావా రాజయ్య ?
- అవినీతి అక్రమాలకు పుట్ట కల్వకుంట్ల కుటుంబం
- ప్రజాపాలన విజయోత్సవ సభకు భారీగా తరలిరావాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తనఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని, పార్టీ మారిండని, త్వరలోనే ఉపఎన్నిక వస్తుందని.. పోటీ చేస్తాం.. గెలుస్తామనే ఆశలు పెట్టుకోవడం రాజకీయాల్లో తప్పే మీ కాదని, ఉపఎన్నిక దాకా అవసరమా..? అధికారాన్ని ఉపయోగించి ఎక్కడైనా అటవీ భూములు, రైతుల భూముల్నిలాక్కుని, కబ్జా చేసినట్లుగా సాక్ష్యాధారాలతో నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా.. శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటానని సోదరుడు రాజయ్యకు సవాల్ చేస్తూ.. అవకాశమిస్తున్నానని, లేదంటే ఆయన ఎమ్మెల్యేగా వుండి, దళితబంధు ఏరకంగా అమ్ముకున్నారో.. నియోజక వర్గ ప్రజలందరికీ తెలుసునని, నీ చేతిలో మోసపోయిన, దగాపడ్డ వందమంది దళిత బిడ్డల్ని ప్రజల ముందు ప్రవేశపెడతానని, ప్రజా నిర్ణయం కట్టుబడి, మనిషన్నవాడవైతే రాజకీయాలనుంచి తప్పుకుంటావాని. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. తమకు ధరణి పట్టాలున్నాయని, రైతుబంధు వస్తుందని, అటవీ అధికారులు తమను వ్యవసాయం చేయనీయడం లేదని, ధర్మసాగర్ మండలం దేవునూరు రైతులు తనకు వచ్చి చెబితే, ఉన్నతాధికారులతో సమీక్షించి రైతులకు న్యాయం చేయాలని చెప్పానన్నారు. 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ఒక్క ఎకరం కూడా భూకబ్జాకు పాల్పడలేదని తనపై నీచపు, అవినీతి ఆరోపణలు చేసే వారికి చివరిగా అవకాశం ఇస్తున్నానని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడైనా భూకబ్జాలుచేశాడనో ..బెదిరింపులకు పాల్పడో ..తన కుటుంబ సభ్యులపై భూముల్ని నమోదు చేసుకున్న సాక్షాలతో బయటపెడితే బాధ్యత వహిస్తానని, కానీ చౌకబారు విమర్శలు చేస్తే ఇకనుంచి పట్టించుకోనని తేల్చి చెప్పారు.

అధికారమంతా కల్వకుంట్ల కుటుంబం నిరంకుశ పాలనతో, రాష్ట్రంలో వ్యవస్థలన్నిటినీ నాశనం చేశారని, రాష్ట్ర వనరులను దోచుకున్నారని, ప్రస్తుతం ఆకుటుంబంలో ప్రతీ ఒక్కరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ కేసులు, జైలు పాలవుతున్నారని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో కేంద్రంలోని బిజెపి కవితపై కేసు నమోదు చేసి, జైలుకు వెళ్లొచ్చిందని, బిజెపిని విమర్శించకుండా కెసిఆర్, కేటీఆర్ ఎందుకు భయపడుతూ మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పదేపదే జైలుకు వెళ్లడానికి సిద్ధమంటున్న కేటీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని, పదేండ్ల కాలంలో విచ్చలవిడిగా అవినీతికిపాల్పడి, అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా ప్రజల్లోకి వస్తుంటే, మరిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతంగా దాడి చేస్తున్నారన్నారు. కెసిఆర్, హరీష్ రావులకు కాళేశ్వరంపై జరిగిన అవకతవకలపై నోటీసులు వచ్చాయని ప్రాజెక్టులో ఏంజరిగిందనేది త్వరలోనే బయటపడుతుందన్నారు. కష్టపడి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాద కాకముందే విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బిజెపి కుట్రని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తే, పేద, దళితకుటుంబాలు ఎక్కువగా ఉన్న ప్రాంతమని, సీఎంను కోరగా అదనంగా 2500 ఇండ్లు ఇస్తామని, మొత్తంగా 6000 ఇందిరమ్మ ఇళ్లు నియోజక వర్గానికి రానున్నవని, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రేపు వరంగల్ సభకు సీఎం రేవంత్ రెడ్డి రానున్న క్రమంలో నియోజక వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీఏపీ ఎరువు ధర పెంపు ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందునాయక్



నవతెలంగాణ-జనగామ

డీఏపీ ధర బస్తాకు రూ. 300 పెంపు ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కల్లిబొల్లి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి దేశంలో వ్యవసాయరంగాన్ని కోట్లాది మంది రైతులు వదిలేసి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. ఈ పరిస్థితికి బిజెపి ప్రభుత్వం మోడీ నయవంచన పాలన అన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని దేశాన్ని గుదేలు చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని అంబానీ, అదానీ ఆదాయంపెంచడం కోసం, కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు.వాటిని రైతు ఉద్యమాల ఫలి తంగా రద్దు చేసుకున్నామన్నారు. తక్షణమే ధరలపెంపును రద్దు చేసుకో వాలన్నారు. లేకుంటే రైతులను సమీకరించి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

రామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్‌గా ఏలే మూర్తి

ఎమ్మెల్యే కడియంను కలిసిన నూతన పాలకమండలి



నవతలెంగాణ-లింగాలఘణపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభుగా కొలువైన శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయానికి నూతన పాలకమండలి ఆదివారం నియమించారు. మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన ఏలే మూర్తి దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి డైరెక్టర్లుగా ఎం.మురళీ, జి.విద్యాసాగర్‌రెడ్డి, మొటెకె శ్రీశైలం, ఎన్.శేరబారెడ్డి , బి.నరేష్, ఎస్.ఐలయ్య, కె.సంపత్, యు.వెంకన్న, కె.శ్రీనివాస్‌రెడ్డి, మంద శ్రీధర్‌రెడ్డి, కడకంచి లక్ష్మీ, పసూనురి ఉపేందర్, టి వెంకటేష్, అబ్బాటి బుచ్చిరెడ్డిలు ఎన్నికకాగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లారెడ్డి, బాబు, నాగేందర్, గణపతి, రాజు, నర్సింహులు, రమేష్‌లు పాల్గొన్నారు.

అవమానం సహించలేక కాంగ్రెస్‌తో సంబంధాన్ని వదులుకుంటున్నా...

కాంగ్రెస్ రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోల్ల రవి గౌడ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో తనకు అవమానం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ రఘు నాథ పల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ పార్టీకి తనకున్న సంబంధాన్ని వదులుకుంటు న్నానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడికి రాసిన లేఖ, సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతున్న పోస్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను విస్మయాన్ని గురిచేస్తోంది. ఈ మేరకు మండల అధ్యక్షులు కోళ్ల రవి వివరణ కోరగా... 35 ఏళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తగా, యువజన నాయకుడిగా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మండల ప్రచార కార్యదర్శిగా, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యతల్లో ఉన్నానని చెప్పారు. కాగా నియోజక వర్గ స్థాయి పార్టీ సమావేశంలో కనీస మర్యాద, పార్టీ మండల అధ్యక్షుడుగా తనకుతగు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే మనస్తాపం చెంది ఈ లేఖను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

షూటింగ్‌బాల్ జాతీయ స్థాయికి క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

షూటింగ్ బాల్ జూనియర్ జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జఫర్‌గడ్ మండల ఆదర్శ పాఠశాలకు చెందిన విక్రమ్, సాం ఘిక సంక్షేమ గురుకులంలో చదువుతున్న వనజవిద్యార్థికి ప్రతిభ కనబరిచి డిసెంబర్ నెలలో బెంగాల్ రాష్ట్రం కలకత్తా పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. వీరిఎంపిక పట్ల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, భూక్య సుధాకర్, పురుమాని రజాక్ అభినందించారు. ఈకార్యక్రమంలో పీఈటీలు చందర్, సుధాకర్, రాజు, అజయ్, దిలీప్, అనిత పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సోమనారాయణ



నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డాక్టర్ సోమనారాయణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, శ్రీనివాసరావు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందిన మామిడాల డాక్టర్ సోమనారాయణను పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైనట్లు తెలియజేశారు. సోమనారాయణ మాట్లాడుతూ నాకు ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతూ నాఎన్నికకు సహకరించిన పద్మశాలి సంఘం సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘణపురం

హన్మకొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో లింగాల ఘనపురం మండల తహశీల్దార్ రవీందర్‌రెడ్డి కూతురు వివాహానికి ఆదివారం హాజరైన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి తో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజాప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రాముతండాలో ఆదివారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500లను బోనస్ ఉందని తెలిపారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏవో మహేందర్, ఏఈఓ భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ దీకొండ వెంకన్న, వెంకటచలం, మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లిసతీష్, నాయకులు పాల్గొన్నారు.



బీసీలకు 42శాతం సీట్లు కేటాయించాలి

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు జిల్లా సహదేవ్

నవతెలంగాణ-తొర్రూరు

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జిల్లా సహదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ముదిరాజ్ మహాసభ మత్స్యకారుల దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని ముదిరాజ్ మత్స్యకారులు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నవంబర్ 21న ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో మొదటి అంశం బీసీ రిజర్వేషన్‌పై ముదిరాజ్‌లను బిసి-డి నుంచి బీసీ-ఏకి మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముదిరాజ్ కో-అపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్- లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ దానికి తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్‌కు రూ.3000 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం ఫిషరీస్ ఫెడరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని, పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్ర మూర్తి, ఉపాధ్యక్షులు నారాయణ, సోమయ్య, కొండ వెంకన్న మడిపల్లి సొసైటీ అధ్యక్షులు కాగితం యాకయ్య, చెర్లపాలెం సొసైటీ ప్రధాన కార్యదర్శి పులుగుజ్జ మహేష్, రామచంద్రు ,పూర్ణ, మాటేడు సొసైటీ అధ్యక్షులు గోపాల్, ప్రసాద్, గుర్తూరు ముదిరాజ్ అధ్యక్షులు బోయిని సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి

తొర్రూరు ఆర్డీవో గణేష్

నవతెలంగాణ-పెద్దవంగర

ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వీరగంటి మహేందర్, మండల వ్యవసాయాధికారి గుగులోత్ స్వామితో కలిసి సందర్శించారు. రైతులతో మాట్లాడి, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దళారులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు మోసపోవద్దని,ప్రతీ రైతు ధాన్యం తీసుకొచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్రాల్లో ధాన్యం కాంటా వేయడంలో సిబ్బంది జాప్యం చేయొద్దన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొనుగోళ్లు సైతం వేగవంతం చేయాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి

తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

ఈ నెల 19న జరగనున్న మహిళ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తొరూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు బట్టునాయక్, పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమాశంలో ఆయన మాట్లాడారు. వరంగల్లో జరిగే మహిళా ఆశీర్వాద బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూగులోతు బట్టు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్, జిల్లా కమిటీ సభ్యులు సాదు లింగారెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తండ చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : ఈ నెల 19న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సీఎం సభను విజయవంతం చేయాలని, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య శేఖర్, రమేష్, దేవా, దేవేందర్, మోరియా తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న బోనస్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎప్పటికీ మరువమబోమని, రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న వరి ధాన్యానికి కింటాకు రూ.500 అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధూకర్‌రెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి బాణోత్ రాంజీనాయక్, సొసైటీ డైరెక్టర్‌లు వేల్పుల శ్రీనివాస్, నాగమణి, సీతారాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాగ్దానాల అమలులో చిత్తశుద్ధి లేని పాలకులు

పారిశ్రామిక అభివృద్ధిలో తీవ్ర నిర్లక్ష్యం

ఊసేలేని ఉక్కు పరిశ్రమ

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకవర్గాలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలులో చిత్తశుద్ధి లేదని, పార్లమెంటుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు పారిశ్రామిక అభివృద్ధిని విస్మరించారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య విమర్శించారు. ఆదివారం డోర్నకల్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగయ్య మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటులో విభజన హామీలైన బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో బీజేపీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. డోర్నకల్ జంక్షన్ అభివృద్ధిని విస్మరించారని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. బయ్యారం ప్రాంతంలోని మట్టిలో నాణ్యత లేదని కేంద్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు నిపుణుల బృందాన్ని పంపించి పరీక్షలు చేయించి మొండి చేయి చూపిందని విమర్శించారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐరన్ ఓరు నాణ్యత లేకున్నప్పటికీ బయ్యారం నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైలాడీలా నుంచి ఐరన్ ఓర్ సింగరేణి భాగస్వామ్యంతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, ఉక్కు పరిశ్రమకు అనుబంధంగా రైల్వేలైన్ వేయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి గాలిలో కలిపిందని తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు దళితులు బలహీన వర్గాల ప్రజలు విద్యా వైద్యంతో పాటు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, పార్లమెంటుకు ఎంపీలుగా, అసెంబ్లీకి ఎమ్మెల్యేలు గెలిచిన ప్రజాప్రతినిధులు మానుకోట అభివృద్ధిని పారిశ్రామిక అభివృద్ధిని విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే వ్యాగన్ పరిశ్రమ డోర్నకల్ జంక్షన్ అభివృద్ధి ఏమైందని, జంక్షన్ అభివృద్ధి వెలుగులు మసకబారి పోతున్నాయని ఎద్దేవా చేశారు. మహబూబాబాద్ జిల్లాను పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేయాలని మహాసభలో తీర్మానం చేసినట్లు చెప్పారు. జిల్లాలో విస్తృతంగా గ్రానైట్ ఇనుపరాయి డోలమైట్ సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని అన్నారు వాటితో పరిశ్రమలు అభివద్ధి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. జిల్లాలో డిబిఎమ్ 48 వెన్నారం ఎస్సారెస్పీ నిర్మాణం కోసం సీపీఐ(ఎం) సుదీర్ఘ పోరాటం నిర్వహించిందని, రెండు దశాబ్దాల కాలంగా పంట కాలవలు మరమత్తు లేక శిథిలమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరమత్తు కోసం ప్రభుత్వ మంజూరు చేసిన రూ.100కోట్ల నిధులను మాజీ మంత్రులు, మంత్రులు పంచుకున్నారని విమర్శించారు. మూడు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎంపీ ఏనాడు నియోజకవర్గ ప్రజల గురించి పార్లమెంట్లో ప్రస్తావించలేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో వాగ్దానాలు అమలు కావడం లేదని, భవిష్యత్తు ఇలాగే ఉంటే ఆ పార్టీలకు పుట్టగతులు లేకుండా పోతాయని, ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నాయకులు శెట్టి వెంకన్న బొమ్మెన అశోక్‌కుమార్, ఉప్పునపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల్లో పార్టీ సభ్యత్వం పెరగాలి

పార్టీ విస్తరణకు తొలి ప్రాధాన్యత

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో సీపీఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాలు కష్టించి పని చేస్తున్నాయని, ప్రజా సంఘాల్లో పార్టీ సభ్యత్వ పెంపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. డోర్నకల్‌లోని బిషప్ అజరయ్య ఫంక్షన్ హాల్లో వై వెంకటయ్య ప్రాంగణంలో ఆదివారం సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా మూడో మహాసభల సందర్భంగా రెండోరోజు సభలో శ్రీనివాస్ మాట్లాడారు. పార్టీ అనుబంధంగా ఉన్న జీఎంపీఎస్, యుటిఎఫ్, జెవివి, కేజీకేఎస్, ప్రజా సంఘాలు జిల్లాలోని అన్ని మండలాలలో కమిటీలు కలిగి ఉన్నాయని, ఆ సంఘాల స్ఫూర్తితో ఇతర ప్రజాసంఘాలు కూడా అన్ని మండలాలు కమిటీలు ఏర్పాటు చేసుకొని విస్తరించాలని సూచించారు. ప్రజా సంఘాల విస్తరణ సంబంధాలతోనే పార్టీ ముందుకు పోతుందని, ప్రజా సంఘాలు బలంగా ఉన్నప్పటికీ ప్రజా సంఘాల్లో పార్టీ సభ్యత్వాన్ని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజాసంఘాలు ఆర్థిక స్తోమత పెంచుకోవాలని, నాయకులను పోషించుకునే స్థాయికి ఎదగాలన్నారు. ప్రజా సంఘాల్లో సద్విమర్శలు ఉండాలని ప్రక్షాళన పెరగాలని తద్వారా సంఘం ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. కార్యదర్శి నివేదికలో జిల్లా కార్యదర్శి వర్గంతో చర్చించి ముఖ్యమైన అంశాలన్నీ చేర్చినట్లు తెలిపారు. పార్టీకి ప్రజాసంఘాలు ఆయా గ్రామాల్లో అండగా నిలవాలని ఆశ్రయం ఇవ్వాలని కోరారు.

పుస్తక పఠనంతో అవగాహన పెంచుకోవాలి

విద్యా పరిశోధకులు డాక్టర్ గురునాధరావు

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు పుస్తక పఠనంతో ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని మంచి ఉపన్యాసకులుగా ఎదగాలని విద్యా పరిశోధకులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వురే గురునాధరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా, హై స్కూల్ స్థాయి, విద్యార్థిని విద్యార్థులకు, 'పుస్తక పఠనం ప్రయోజనాలు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురునాధరావు హాజరై మాట్లాడారు.ఉపన్యాసం అనేది ఓ కళ అని, విద్యార్థులు పుస్తక పఠనంతో ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని మంచి ఉపన్యాసకులు కావాలని ఆకాంక్షించారు. భావాన్ని ప్రజల్లో వ్యక్తీకరించే సాధనమే ఉపన్యాసమని, ఉపన్యాసం ఓ కళ అన్నారు. ప్రతి విద్యార్థి వారి భావాలను ఎదుటి వారికి వినసొంపుగా ఉండేలా వ్యక్తీకరించాలని, ఆ లక్ష్యంతో పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఉపన్యాస కళ సంపాదించుకోవడం వెనుక అనేక రోజుల కషి, శాస్త్రీయ అవగాహన ఉన్నాయనేది మర్చిపోవద్దని, మానవ సంబంధాలు కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాలపై అవగాహన పెంచుకుంటే అనేకంశాలో విజ్ఞానం సంపాదించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు జి విజయేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి అబ్బగాని భాస్కర్, ప్రశాంత్, అనుప్, ఆర్‌సి విజ్ఞాన్, సాహితీవేత్తలు ఉపాధ్యాయులు పుస్తక ప్రియులు గ్రంథాలయ పాలకులు పాల్గొన్నారు.

సర్వేలో జిల్లాలోనే 'పెద్దవంగర' ఫస్ట్

మండలంలో 83.4 శాతం సర్వే పూర్తి

డాటా ఎంట్రీకి ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పెద్దవంగర మండలంలో ముమ్మరంగా సాగుతుంది. ఆదివారం వరకు జరిగిన సర్వే లెక్కల ప్రకారం మండలం జిల్లాలోనే 83.4. శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఆ తర్వాత స్థానంలో వరుసగా దంతాలపల్లి 81.8 శాతం, చిన్నగూడూరు 81.1 శాతం ఉన్నాయి. కాగా సర్వేలో జిల్లాలో నూతనంగా ఏర్పడిన పెద్దవంగర, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం 70.1 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు వివరాలు వెల్లడించారు.

మండలంలో 83 బ్లాక్ లు..10045 కుటుంబాలు

మండలంలోని 20 గ్రామాల్లో మొత్తం 10,045 కుటుంబాలు ఉన్నాయి. వీటినీ 83బ్లాక్‌గా విభజించారు. ఒక్కో బ్లాక్ కు ఒక్కో ఎన్యుమరేటర్‌తో పాటు, 8మంది సూపర్వైజర్ల ద్వారా మండలంలో సర్వే చేపట్టారు. ఆదివారం వరకు 20బ్లాక్‌లో సర్వే పూర్తి కాగా, మిగిలిన 63బ్లాక్‌లో 1672కుటుంబాలు సర్వే చేయాల్సి ఉందని, షెడ్యూల్ ప్రకారం సమగ్ర కుటుంబ సర్వే సంపూర్ణంగా పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.



సర్వే డాటా ఎంట్రీ కి ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీవో

మండలంలో సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. ఏ రోజు చేసిన సర్వే పత్రాలను అదేరోజు ట్రక్ బాక్స్‌లో భద్రపరుస్తున్నామని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సర్వే డాటా ఎంట్రీకి మండలంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసాం. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీకి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

డిసెంబర్ 3న శిక్షణ తరగతులు

నవతెలంగాణ-గార్ల

డిసెంబరు 3న దంతాలపల్లిలోని దైద వెంకన్న నగర్‌లో జరగనున్న భవన నిర్మాణ కార్మికుల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దరఖాస్తులు చేసుకున్న సంక్షేమ పథకాల పెండింగ్ క్లైమ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భవనా నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్‌ను ఇతర పథకాలకు వినియోగించవద్దని కోరారు.కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జడ శ్రీను, కత్తి యాదగిరి, మౌలానా మేస్త్రి, బడుగుల వెంకన్న, నరసింహారావు ఉన్నారు.



ఎక్సైజ్ సిబ్బందిమంటూ సోదాలు

- ఇంట్లోకి ప్రవేశించి దౌర్జన్యం

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

నవతెలంగాణ-మరిపెడ

ఎక్సైజ్ సిబ్బందిమంటూ తమ ఇంట్లోకి చొరబడి తమపై భౌతిక దాడి చేశారని,న్యాయం చేయాలని బాధితులు మరిపెడ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు పొన్నం రుక్మిణి, వినయ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయాన్నే నలుగురు వ్యక్తులు తమ ఇంటికి వచ్చి మందు అమ్ముతున్నారా అని అడుగుతూనే ఇంట్లోకి ప్రవేశించారు. మీరెవరూ అని ప్రశ్నించగా ఎక్సైజ్ సిబ్బందిమంటూ ఇంట్లోని బీరువా, మంచాలు, బాత్రుంలూ అన్ని సోదాలు చేశారని, ఇదేమిటని ప్రశ్నించగా తనపై భౌతికంగా దాడి చేశారని పొన్నం రుక్మిణి వాపోయారు. ఇంట్లోని లిక్కరు సీసాలు తీసుకుని తమని భయభ్రాంతులకు గురి చేసిన జిన్నా శ్రీను, బానోత్ బీమి, జిన్నా నవీన్, ఇస్లావత్ లాల్ సింగ్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరుపుతున్నారు.



గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉప్పల కష్ణమూర్తి నూతన గృహ ప్రవేశం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా ఈ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై సత్య నారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, క్లాస్-1 కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర రవికుమార్, ఉప్పల వెంకటేశ్వర్లు, ఉప్పల నాగేశ్వరరావు, జానకి రాములు, భద్రయ్య, రామన్న, తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెండ్స్ వెల్ఫేర్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఒకరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో ముందుకెళ్లి సంఘ సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి పాటు పడటమే ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఉద్దేశమని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అధ్యక్షులు జాటోత్ హరిచంద్ అన్నారు. ఆదివారం రోజు వద్దిరాజు నారాయణ పార్క్‌లో 50మంది సభ్యులుకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జాటోత్ హరిచంద్, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, ఉపాధ్యక్షులు మలిశెట్టి రవి, కూటికంటి మధు, మట్టపెల్లి అశోక్, కోశాధికారి పింగిలి ప్రభాకర్ సహాయ కార్యదర్శులుగా సుంకరి రవి, గుగులోత్ నరేందర్,కార్యవర్గ సభ్యులుగా లకావత్ సంతోష్, మలిశెట్టి శోభన్, నూనవత్ బాలు, బానోత్ రామన్న,ఎండి రహీం, ఆడిట్ సభ్యులుగా శ్రీరామ్ చందర్, ఎండీ పాషా, గౌరవ అధ్యక్షులుగా లింగాల నర్సయ్య, గౌరవ సలహాదారులుగా బైరి అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



టీఎస్ యూటీఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడిగా దబ్బకట్ల రమేష్

నవతెలంగాణ-గూడూరు

టీఎస్ యూటీఎఫ్ గూడూరు మండల శాఖ అధ్యక్షులుగా దబ్బకట్ల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా అధ్యక్షులు దబ్బాకట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, ఉపాధ్యక్షులు సదరం దేవేందర్, కోశాధికారి ఎం రాజు,కార్యదర్శులు పి శ్రీలత, శివరాం, బి రాజు,ఆడిట్ కమిటీ కన్వీనర్ పి మంగ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దనసరి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలన్నింటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ నుంచి నర్సిరెడ్డిని మరోసారి గెలిపిస్తే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటారని తెలిపారు.





రూ.500 బోనస్ ఉపయోగించుకోవాలి

ఏపిఎం బానోతు రాములు

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలకు రూ.500 బోనస్‌ను పొందాలని మరిపెడ ఏపిఎం బానోతు రాములు అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని తండ ధర్మారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిరిడి సాయిబాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టంచి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు పూర్తిగా ఎండబెట్టి, మట్టిపెల్లలు, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. రైతుల మేలు కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబునాయక్, మాజీ సర్పంచ్లు గుగులోతు బాబునాయక్, గుగులోతు లక్పతి, సిసి చందు, విజయ్, శిరిడి సాయిబాబా సంఘం అధ్యక్షురాలు బానోతు బుజ్జి, సభ్యురాలు గుగులోతు విజయ, ట్యాబ్ ఇన్చార్జి గుగులోతు చెన్న, బుక్ కీపర్ గుగులోతు నవీన్, స్వామి, బాలాజీ, రాందాస్, వీరన్న, గుగులోతు లోకేష్, విజయ్, మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చామంతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘంసభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యోగా టీచర్‌గా నీలారపు శ్రీధర్



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో యోగా టీచర్‌గా సూరారం గ్రామానికి చెందిన నీలారపు శ్రీధర్ ఎంపికైనట్టు ఆయన ఆదివారం పేర్కొన్నారు. ఇటీవల ఆయుష్ శాఖ వారు నియామకాల్లో భాగంగా నిర్వహించిన ఉద్యోగాల భర్తీలో యోగ టీచర్‌గా ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ నౌరీనా బేగంకు రిపోర్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

చల్లా నారాయణరెడ్డిపై పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అయన సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు పైన ఆధారం లేని నిరధారమైన ఆరోపణలు చేసిన చల్ల నారాయణరెడ్డి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్,, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, మూడేత్తుల రమేష్, పాక్స్ కోప్సన్ డైరెక్టర్స్ కటకం శ్రీను, ఎడ్ల నారాయణ, బుర్ర సమ్మయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు రామన్నగూడెం విద్యార్థులు

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని





నవతెలంగాణ-ములుగు

51వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని(ఆర్బివిపి) సైన్స్ ఫెయిర్ 2024 ప్రదర్శనకు ములుగు జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్నగూడెం విద్యార్థులు ఎంపికైనట్టు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఆదివారం తెలిపారు. డిసెంబర్ 16 నుండి 21 వరకు హర్యానాలో నిర్వహించే జాతీయ స్థాయి సైన్స్ ఫేర్‌కు ములుగు జిల్లా జడ్పీహెచ్‌ఎస్ రామన్నగూడెం పాఠశాలలోని శ్యాంసుందర్‌రెడ్డి, బయోసైన్స్ ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో రక్షిత, మైథిలి విద్యార్థులచే తయారుచేసిన ఇంటలిజెంట్



ఆల్కహాల్ డిటెక్షన్ వెహికల్ అలర్ట్ సిస్టం ఫర్ డ్రైవర్స్ అనే ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపికైందని అన్నారు. విద్యార్థులను వారి గైడ్ టీచర్ శ్యాంసుందర్ రెడ్డిని, వారిని ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్యను అభినందించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్నగూడెం విద్యార్థులు త యారు చేసిన ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు. గతంలో కూడా జాతీయస్థాయి సైన్స్ ఫేర్ కు బయో సైన్స్ ఉపాధ్యా యుడు శ్యామ్ సుందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు జాతీయస్థాయి ప్రదర్శ నలకు హాజరైనట్టు చెప్పారు. జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలలు ఈనెల చివరి వారంలో నిర్వహించబడే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులను సం సిద్ధులను చేస్తూ శాస్త్రీయ, స జనాత్మక ఆలోచన లతో ఎగ్జిబిట్లు తయారుచేసి ప్రతి పాఠశాల నుండి సైన్స్ ఫే ర్‌కు హాజరుకావాలని అన్నారు. సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు బాల్య దశ నుండే శాస్త్రీయ ఆలోచనలు పెంపొందుతాయని అన్నారు.

ప్రతిభకు గుర్తింపు లభించింది

జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం చాలా ఆనందం ఇచ్చింది. శాస్త్రీయ ఆలోచనలతో విభిన్న కోణంలో ఆలోచించి విద్యార్థులను సైన్స్ ఫెయిర్ లో పాల్గొనేలా చేయడం కోసం నన్ను ప్రోత్సహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య కి, రాష్ట్ర సౌత్ ఇండియా ప్రదర్శనలలో పాల్గొనుటకు మార్గదర్శకత్వం చేస్తూ నిత్యం అన్ని విధాల సహకరించినటువంటి జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ కి, జిల్లా విద్యాశాఖ అధికారి పాణినికి కృ తజ్ఞతలు తెలియజేస్తున్నాను. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు, వైజ్ఞానిక ప్రదర్శనలపై మక్కువ చూపిస్తూ నా యొక్క గైడెన్స్ సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయికి ఎంపిక కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు దేశంలోని ఐఐటీలలో ఐదు శాతం సీట్లు కేటాయించబడుతున్నాయి. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలలో తప్పక పాల్గొనాలి, శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకోవాలన్నారు.

-శ్యాంసుందర్ రెడ్డి, గైడ్ టీచర్(స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, జడ్పీహెచ్‌ఎస్ రామన్నగూడెం)

ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు

ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తే అదు తే ఫలితాలు సాధిస్తారని , సైంటిఫిక్ టెంపర్ అలవడుతుందని, విజ్ఞానమే మానవాభివ ద్ధికి మూలమని కొనియాడుతూ, విద్యార్థులకు, గైడ్ టీచర్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేసారు.

-కొయ్యడ మల్లయ్య, హెడ్ మాస్టర్, జెడ్పీహెచ్‌ఎస్ రామన్నగూడెం)



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గణపురం


మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మల సారయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ గారు,గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, తాజా మాజీ సర్పంచ్ మాధం మమత-సుధాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు మాధం భారత్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి ఎమ్మెల్యే ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండల పరిధి పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి మల్లయ్య సరోజన దంపతుల కూతురు రజిత-ప్రమోద్ వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కత్తి సంపత్, కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మాదం కొమరయ్య, టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతిగౌడ్, కోరే చందు, చిరంజీవి, మాజీ ఎంపీటీసీ గంధం సారయ్య, పంగిడిపల్లి గ్రామ అధ్యక్షులు కోసన మహేందర్ రెడ్డి సతీష్‌రావు, ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్ ఆశీర్వచనాలు

ఎంపేడ్ గ్రామానికి చెందిన మారేపల్లి మంజుల సమ్మయ్య మంజుల కుమారుడు శశికుమార్-సాయిప్రసన్న వివాహం ఇలంత కుంట రామాలయంలో జరిగింది. కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు కాంగ్రెస్ ఇలంతకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావ్. టేకుమట్ల మండల నాయకులు కోరే చందు, టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాం క్రాంతి, సలీం, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జంగిడిపల్లి లో నిరీషా, సంతోష్ వివాహమహోత్సవం ఆదివారం జరిగింది. మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మదుకర్ హాజరై వధువవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు యాదగిరిరావు, రాజేశ్వర్‌రావు, ఇండ్ల శివ సారయ్య, అక్కినేని సుమన్ పాల్గొన్నారు.

యాసంగి సాగుకు సన్నద్ధం.!

వరి నారుమడులు సిద్ధం చేస్తున్న రైతులు
దిగుబడి ఎక్కువ వస్తుండడంతో సన్నాలకే మొగ్గు
మండలంలో పంట సాగు అంచనా 12,657 ఎకరాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

యాసంగి సాగుకు రైతన్నలు సన్నద్ధమవుతున్నారు.వానాకాలం వరి కోతలు కోసిన రైతులు ధాన్యం అమ్మకంలో బిజీగా ఉన్నప్పటికీ యాసంగి సీజన్ ఆరంభమైన నేపథ్యంలో సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 19న అనురాధ కార్తె ప్రారంభం కానుండడంతో ఈ సమ యంలో నార్లు పోసుకుంటే తెగుళ్లను తట్టుకోవడంతో పాటు చలిప్రారంభం కాకముందే నారు ఏపుగా పెరుగుతుందన్న నమ్మకం రైతుల్లో ఉంది. దీంతో యాసంగి సీజన్ వరినారు పోసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో ఇప్పటికే పొలాలను దున్నకుని నారుమడు లు సిద్ధం చేసుకున్నారు.

మండల వ్యాప్తంగా యాసంగిలో 12,657 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కానున్నట్లు మండల వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో వరి 8,567 ఎకరాలు,మిగతా 4 వేల ఇతర సాగు కానున్నట్లు వ్యవసాయశాఖ అంచనాలు వేసింది. ప్రస్తుతం రైతులు బొగ్గులవాగు,కాపురం చెరువు చిన్నతరహా ప్రాజెక్టుల, బోర్ బావులు, మానేరు సమీపంలో యాసంగి సాగుకు నారుమడులకు సిద్ధం చేస్తున్నట్లుగా వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వానాకాలంలో మండల వ్యాప్తంగా 10,897 ఎకరాలల్లో వరిసాగు కాగా అందులో సన్నాల రకం 7,890 ఎకరాల్లో సాగు చేశారు.సన్న రకాలైన జై శ్రీరామ్, జీనెక్స్ సీడ్ చిట్టిపొట్టి, బీపీటీ, కల్కి, వరంగల్ సన్నాలు, జగిత్యాల సన్నాలు, తెలంగాణ సోన, నెల్లూరి మసూరి, జేజీఎల్, హెచ్‌ఎంటి ఎంటీయూ 1271, కంపసాగర్ సన్నాగణ లు వంటి తదితర సన్నాల వరిని రైతులు సాగు చేశారు. యాసంగి పంటలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, విత్తనాలు,ఎరువులు యాభై శాతం అందుబాటులో ఉన్నాయని, మిగతా ఎరువుల కోసం ప్రతిపాదనలు పంపించామని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారి తెలిపారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం రేణుకుంట్ల ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులకు పెండింగ్ ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడు దల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడు



స్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యా రంగానికి బడ్జెట్ లో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం ఏడు శాతమే కేటాయించారన్నారు. దీంతో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. జయశంకర్ జిల్లా లో ఉన్న యూనివర్సిటీ పీజీ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని, బీసీ గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. యుఆర్ఎస్ పాఠశాల కు సొంత భవనం, ఎస్టీ బాయ్స్ కళాశాల హాస్టల్ కు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాన్ని వదిలి మైలారం గుట్టల వద్ద ఎడ్యుకేషన్ హబ్ చేయడం సరికాదన్నారు. గురుకులలైన,మోడల్ స్కూల్ కళాశాలలు జిల్లా కేంద్రంలోనే కొనసాగే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, పోతుల పవన్, లక్ష్మణ్, చల్లూరి రక్షిత, రాజుల శివ, రేణిగుంట్ల రాజు, నవీన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధుపై కాంగ్రెస్ కుట్రలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధును హత్య చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు పుట్ట మధును హత్య చేసేందుకు కాంగ్రెస్ నాయకుల కుట్రలు సోషల్ మీడియా ద్వారా బహిర్గతం అయ్యాయియని తెలిపారు. తమ నాయకుని ప్రాణాలకు భయం ఉంది కాబట్టి ప్రభుత్వం బద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాలా యాదగిరి రావు, తోట రాజేశ్వర్ రావు,అక్కినవేని సుమన్, వెంకట్ రాజు, వేల్పుల శేఖర్, తోకల సమ్మయ్య, పిలమరి నరేష్, పంతకాని సురేష్, మద్దెల లక్ష్మణ్, శివ సారయ్య పాడ్య స్వామి పాల్గొన్నారు.



అసత్య ఆరోపణలు తగవు : కాంగ్రెస్



నవతెలంగాణ-మహదేవపూర్

సోషల్ మీడియా, యూట్యూబ్ చానల్స్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు పై నిరాధార అరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై ఎస్ఐకే పవన్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అన్నారం పోలిస్టేషన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాజేశంకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజాబాబు సింగల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు, నాయకులు కోట సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



28వరకు ఫీజు గడువు పొడిగింపు

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పది పరీక్షల ఫీజు గడువు ఈనెల నవంబర్ 28 వరకు పొడిగించినట్లు ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3526 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. తొలుత ప్రకటించిన గడువు 18 నేటితో ముగిసిందని.మార్చి-2025 లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ / సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి అలస్య రుసుము లేకుండా ఈ నెల 28వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలన్నారు. రూ.50 అలస్య రుసుముతో డిసెంబరు 10వ తేదీ వరకు, రూ. 200 అలస్య రుసుముతో డిసెంబర్ 19వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 30వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామని అన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని సూచించారు.



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బానోత్ వెంకన్న ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ - ములుగు

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోత్ వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క సన్నిధిలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో నుండి ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొని,జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకట్ నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో జర్నలిస్టు వృత్తిలో ఉన్న గిరిజనులకు తప్పనిసరిగా ప్రాధాన్యం కలిపి ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉంటూ కలం ను నమ్ముకుని జర్నలిస్టుగా కొనసాగుతున్న ఇండ్లు లేని నిరుపేద గిరిజనులకు ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఏజెన్సీ జిల్లాలో జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గిరిజనులకు ప్రాతినిధ్యం ఉండే విధంగా చొరవ చూపాలన్నారు. వనదేవతల సన్నిధిలో ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులుగా బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, కార్యదర్శిగా శరత్, కోశాధికారిగా తురస చంటి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేతావత్ సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా, భూఖ్య సునీల్, నాయకులను, వైస్ ప్రెసిడెంట్లను పూణెం ప్రతాప్, పోరిక సునీల్, లను మరియు కార్యవర్గ సభ్యులుగా యుగేందర్, తెల్లం ఆనంద్, పాయం అజయ్, వాసం నరేందర్ లను ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు.

కాళేశ్వరం దేవస్థానంలో సామూహిక దీపోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవాలయంలో ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించుట నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా



ఆదివారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చక స్వాములు, సిబ్బంది అందజేయడం జరిగింది.